క్లుప్తంగా

నేడు వైద్య శిబిరం

నరసన్నపేట: స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు కళాశాల వ్యవస్థాపకుడు ముద్దాడ బాలభూపాలనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జెమ్స్ ఆస్పత్రి వైద్యులు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. రోగులు వచ్చి వినియోగించుకోవాలని కోరారు.

గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి


విజయకుమార్(ఫైల్)

నరసన్నపేట: మండలంలోని గునబుపేటకు చెందిన గొనబు విజయకుమార్ (44) గుండెపోటుతో ఆదివారం ఉదయం విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విజయకుమార్ విజయనగరం పోలీస్ ఏఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. విజయకుమార్‌కు గురువారం గుండెపోటు రావడంతో భార్య కనకరత్నం, కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మానసిక ఒత్తిడి, అవమానానికి గురికావడం తోనే మృతి చెందినట్లు భార్య, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఏడాది క్రితం విజయనగరం పోలీస్ ఏఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లారని, నెల రోజుల క్రితం ఓ కేసులో పోలీసు అధికారులు అన్యాయంగా అరెస్ట్ చేయించారన్నారు. వారం క్రితమే బెయిల్‌పై వచ్చిందన్నారు. మనస్థాపం చెందడంతోనే గుండెపోటు వచ్చిందన్నారు. చేయని తప్పుకు కేసులో ఇరికించి జైలు పాలు చేశారని ఆరోపించారు.

ఏఎంసీ వైస్ చైర్మన్ మృతికి పలువురి సంతాపం


వెంకటరావు (ఫైల్)

పొందూరు: ఏఎంసీ వైస్ చైర్మన్, పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జరజాపు వెంకటరావు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన సుమారు రెండున్నర దశాబ్దాల పాటు పాత్రికేయుడిగా సేవలందించారు. ప్రస్తుతం ఏఎంసీ వైస్ చైర్మన్‌గా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. ఈయన మృతికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్ కుమార్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, ఏఎంసీ చైర్మన్ బాడాల సునీల్ కుమార్, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, పొందూరు వైస్ సర్పంచ్ అనకాపల్లి గోవిందా తదితరులు సంతాపం తెలిపారు.

100వ రోజుకు చేరిన అన్నదానం


దుస్తులు, ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

ఆమదాలవలస: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సేవా ప్రముఖ్ గుడ్ల బాబూజీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారం నాటికి 100వ రోజుకు చేరింది. 35 మంది పేదలకు అన్న, వస్త్ర దానం చేసినట్లు బాబూజీ తెలిపారు. 100వ రోజు శ్రీకాకుళం సూర్యముఖి ఆస్పత్రి వైద్యులు పి.జగదీష్ వితరణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, రొటేరియన్ సిల్లా రవిబాబు, పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక


మాట్లాడుతున్న అధ్యక్షుడు భాస్కరరావు

మెళియాపుట్టి: ఉపాధి హామీలో పనిచేస్తున్న క్షేత్రసహాయకులు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తామాడ భాస్కరరావు, ఉపాధ్యక్షుడిగా సిరిపురం తేజేశ్వరరావు కార్యదర్శిగా ఎల్.శ్రీనివాసరావు, కోశాధికారులుగా బొల్ల సింహాచలం, చాణుక్య, కార్యవర్గ సభ్యులుగా రాజు మజ్జి, చిన్నబాబు, ధనుంజయరావు, వనజాక్షి, అనితకుమారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు భాస్కరరావు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత, జీతభత్యాల పెంపుదల కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

స్వచ్ఛతే లక్ష్యం

గార్బేజ్ ఫ్రీ ఇండియా (చెత్త రహిత భారతదేశం) లక్ష్యంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రధాన రోడ్లు, కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, సముద్ర, నదీతీర ప్రాంతాల్లోని చెత్తాచెదారం ఏరివేసి, పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం అవగాహన ర్యాలీలు చేపట్టి, ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల గ్రీన్ అంబాసిడర్లను సన్మానించి, స్వచ్ఛ భారత్‌కు సహకరించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


నరసన్నపేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి వేతనదారులు


పోలాకి: పోలాకి సచివాలయం పరిసరాలను శుభ్రం చేస్తున్న జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, నాయకులు


సరుబుజ్జిలి: రొట్టవలసలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సచివాలయ సిబ్బంది


పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కొత్తూరు: కొత్తూరులో రోడ్లును శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలో నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది


బూర్జ: కొల్లివలసలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయ, ఉపాధి సిబ్బంది


మెళియాపుట్టి: పద్ద గ్రామంలో శ్రమదానం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


ఆమదాలవలస: ఆర్టీసీ బస్టాండ్ పరిశరాలను పరిశుభ్రం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది



పాతపట్నం: పాతపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


హిరమండలం: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు


సారవకోట: సమీకృత వసతిగృహాన్ని శుభ్రం చేస్తున్న ఆయాలు


హిరమండలం: క్లాప్ మిత్రలతో కలిసి కాఫీ తాగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వినాయక లడ్డూ వేలం


పాతపట్నం: అచ్చుతాపురంలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న శ్రీరామ్‌లక్ష్మీనారాయణ


పాతపట్నం: కోటగుడ్డికాలనీలోని వినాయక లడ్డూను దక్కించుకున్న వెంకటేష్ కుటుంబం

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ అచ్చుతాపురం గ్రామంలో యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాట ఆదివారం సాయంత్రం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన శ్రీరామ్ లక్ష్మీనారాయణ రూ.లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. పాతపట్నం కోటగుడ్డి కాలనీలో ఉన్న వినాయకుడి వద్ద ఉన్న లడ్డూను అదే కాలనీకి చెందిన ఆటపాకల వెంకటేష్ రూ.81,500 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారని నిర్వాహకులు, వైస్ సర్పంచ్ మమత తెలిపారు. అనంతరం వినాయకుడుని ఊరేగింపుగా తీసుకువెళ్లి మహేంద్రతనయ నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యువత, చిన్నారులు పాల్గొన్నారు.

నరసన్నపేట: మండలంలోని తామరాపల్లిలో వినాయక లడ్డూ వేలంపాట పోటాపోటీగా జరిగింది. గ్రామానికి చెందిన గంగిట్ల వాసు, రాజు దంపతులు రూ.32100లకు దక్కించుకున్నారు. వీరికి గ్రామస్తులు, కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.


నరసన్నపేట: లడ్డూను అందజేస్తున్న కమిటీ సభ్యులు

బై..బై.. గేణేశా

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట, సారవకోట గ్రామాలలో ఆదివారం వినాయక విగ్రహ నిమజ్జనాలు సందడిగా నిర్వహించారు. గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని ఐజేనాయుడు కాలనీలోని వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.


సారవకోట: మండల కేంద్రంలోని వినాయకుడిని ఊరేగిస్తున్న గ్రామస్తులు


ఆమదాలవలస: ఐజేనాయుడు కాలనీలోని వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

అపూర్వ కలయిక



పాతపట్నం సెయింటెన్స్ పాఠశాలలో 1986-98 విద్యా సంవత్సరాల్లో చదుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఆయా బ్యాచ్ విద్యార్థులంతా ఒకేచోట చేరి సందడి చేశారు. 25 ఏళ్ల తరువాత కలుసుకున్న వారంతా ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. - పాతపట్నం

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత


చిన్నమ్మికి పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీరు జగదీష్

హిరమండలం: హిరమండలం మేజర్ పంచాయతీకి చెందిన నరాల చిన్నమ్మి అనే వృద్ధురాలు అనారోగ్యంతో రాగోలు జెమ్స్‌లో కొద్ది రోజులుగా చికిత్స పొందుతోంది. అక్టోబరు పింఛన్‌ను ఆదివారం ఉదయం ఆరు గంటలకు గ్రామ వలంటీరు తోణంగి జగదీష్ ఆస్పత్రికి వచ్చి అందించడంతో సంతోషం వ్యక్తం చేసింది. వలంటీర్‌ను పలువురు అభినందించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


వేయింగ్ మిషన్ అందజేస్తున్న శివానందమూర్తి

సరుబుజ్జిలి: ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జి.వి.శివానందమూర్తి తెలిపారు. మండలంలోని సింధువాడ సచివాలయం ఆవరణలో ఐసీడీఎస్ షళంత్రి సెక్టార్ పరిధి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీలు, అవగాహన సదస్సులు ఆదివారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జానకి, మహిళా సంరక్షణ కార్యదర్శి జమ్మాన అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ రాజకుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ధర్మారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన

సారవకోట: మండలంలోని పలు గిరిజన గ్రామాలలో ఆదివారం ప్రకృతి వ్యవసాయం సిబ్బంది జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన కల్పించారు. దాసుపురం, పురుషోత్తుకర్ర తదితర గ్రామాలలో పర్యటించారు. జిల్లేడు ద్రావణాన్ని ఏలా తయారు చేయాలి, తయారీకి కావల్సిన వస్తువులు, ద్రావణాన్ని పంటలకు ఏలా వినియోగించాలో తెలియజేశారు.

కొత్తూరు: జిల్లేడు ద్రావణంతో పొటాష్ లోపాన్ని నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ ఎస్.సూర్యనారాయణ అన్నారు. కొత్తూరు గ్రామ సచివాలయం పరిధి రైతులకు జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన కల్పించారు. డ్రమ్‌లో ఆవు మూత్రం, జిల్లేడు ఆకులు వేసి నాలుగు రోజులపాటు నీడలో ఉంచాలన్నారు. ఐదో రోజు తీసి ఎకరాలకు ఆరు లీటర్ల చొప్పున పిచకారీ చేయాలన్నారు. ఐసీఆర్పీలు రమణమ్మ, అల్లు మాధవి, చిన్నమ్మి పాల్గొన్నారు.

కరెన్సీ నోట్‌పై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

కొత్తూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను కరెన్సీ నోట్‌పై ముంద్రించాలని మండల దళిత మహాసభ ప్రతినిధులు పడాల నాగభూషణరావు, టొంపల తిరుపతిరావు, శ్రీనివాసరావు, దుర్గాసి జమ్మయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కొత్తూరులో వీరు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు కోసం ఒక గ్రంథానే రాసిన అంబేడ్కర్ ఫొటోను కరెన్సీ నోట్‌పై ముంద్రించకపోతే దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకు దళితలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దళిత నేతలు బి.రామకృష్ణ, జి.రామారావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం


టెక్కలిపాడులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

జలుమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. టెక్కలిపాడు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీనులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను సర్పంచ్ ధర్మాన నీలవేణి, ఎంపీటీసీ బండి ఎర్రన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన బువాజి కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ సమస్యలను గడపగడపకు నిధులతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనకు టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైందని, బిల్లు అందినట్లు చూపిస్తోందని, ఇల్లు మాత్రం నిర్మాణం జరగలేదని ఎమ్మెల్యే దృష్టికి వాన అచ్చెమ్మ తీసుకు వచ్చింది. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ఇంటి నిర్మాణానికి అవసరమైన సహాయం అందిస్తానన్నారు. గుగ్గిలి వైఎస్సార్‌సీపీ నాయకుడు కరవంజ కూర్మారావు రూ.10 వేలు సహాయం అందిస్తానన్నారు. ఉప సర్పంచ్ తాన్ని కళావతి, స్థానిక నాయకులు తాన్ని చిన్నప్పన్న, బగ్గు సింహాచలం, రావాడ సింహాచలం, ధర్మాన ప్రసాదరావు, పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, ఎంపీటీసీ బండి ఎర్రన్న, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పి.రాజప్పలనాయడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనే మళ్లీ కావాలి

- మౌలిక వసతులతో గ్రామాలాభివృద్ధి
- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


సర్పంచ్ నీలవేణితో కలిసి సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ కావాలన్న అంశం ప్రతీ ఇంటికి చేరేలా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే ప్రచారం చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. టెక్కలిపాడులో రూ.40 లక్షలతో నిర్మాణం జరిగిన సచివాలయం, జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన కుళాయిలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మౌలిక వసతులైన రోడ్లు, ప్రజలకు శుద్ధమైన తాగునీరు, గ్రామాల్లో సుపరిపాలనకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ఇవన్నీ విప్లవాత్మక మార్పులని వీటిని ప్రజలు గమనించాలన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మ్యానిఫెస్టోలో ఉన్న 98 శాతం హామీలు నెరవేర్చామన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి అంతా ప్రతీ గ్రామంలో ఒక సైన్ బోర్డు మాదిరిగా ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాలు సైతం ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది టీడీపీ నాయకులు గ్రామాలలో వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారు పైడి విఠలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, నరసన్నపేట ఏఎంసీ చైర్మన్ వాన గోవిందరావు, సర్పంచ్ ధర్మాన నీలవేణి, ఎంపీటీసీ బండి ఎర్రన్న, బుద్దల శ్రీనివాసరావు, ధర్మాన జగన్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో వైఎస్సార్ పొలంబడి


రైతులకు సూచనలిస్తున్న ఏఓ దానకర్ణుడు

మెళియాపుట్టి: ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయశాఖ అధికారి దానకర్ణుడు అన్నారు. జెడ్పీటీసీ గూడ ఎండయ్య ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం గ్రామంలో రైతు చిన్నింటి అప్పారావు పొలంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక దిగుబడులు సాధించేందుకు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. శత్రు పురుగు, మిత్ర పురుగుల నిష్పత్తిని వివరించారు. వీటి ఆధారంగా పురుగు మందులు వాడాలన్నారు. దశల వారీగా పిచికారీ చేయాల్సిన పురుగు మందులు, ఎరువుల గూర్చి తెలియజేశారు. వీఏఏ నరేంద్ర, సర్పంచ్ గూడ వసంతకుమారి ఉన్నారు.